# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 253 | హైదరాబాద్ | శుక్రవారం | 27- 12 -2024 | పేజీలు - 6 | వెల.4/-


# మనమంతా కలసి పనిచేద్దాం రండి

- తెలంగాణ అభివృద్ధిలో మీరూ భాగస్వాములు కండి
- మీపై సామాజిక బాధ్యత ఉందని గుర్తించండి
- డ్రగ్స్ తదితర సామాజిక దుర్మార్గాలపై పోరాడండి
- చిత్రపరిశ్రమ అభివృద్ధికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు
- సినీ ప్రముఖులతో భేటీలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి
- ప్రభుత్వంతో కలసి పనిచేస్తామన్న ఎఫ్‌డిసి ఛైర్మన్ దిల్‌రాజు



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

కలసి పనిచేద్దాం రండి..తెలంగాణ అభివృద్దిలో మీరూ భాగస్వాములు కండి అని సిఎం రేవంత్ రెడ్డి చిత్రపరిశ్రమను ఆహ్వానించారు. సినీ పరిశ్రమలో సమస్యలు, ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దీనిపై మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు అధికారుల కు ఆయన సూచనలు చేశారు. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంత్రివర్గ ఉపసంఘం సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాలపై అధ్యయనం చేయనుంది. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలు, అదనపు షోల నిర్వహణకు సంబంధించిన మార్గదర్శ కాలు, టికెట్ రేట్ల పెంపుపై నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనుంది. దానికి అనుగు ణంగా రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ చేపట్టనుంది. సినీ పరిశ్రమ కూడా ఓ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించిన నేపథ్యంలో ఇండస్ట్రీ ప్రము ఖులు తమ సూచనలను ఉప సంఘం దృష్టికి తీసు కెళ్లనున్నారు.తెలుగు సినిమా ఇండస్ట్రీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని.. సినిమా పరిశ్రమ సమస్యలపై మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు నేతృత్వంలో సినీ ప్రముఖులు సిఎం రేవంత్‌ను కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు చెందిన పలు అంశాల పై మంత్రివర్గ ఉపసంఘం అధ్యయనం చేస్తుందని చెప్పారు. రానున్న రోజుల్లో ఇండస్ట్రీ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై నివేదిక రూపొందించి సర్కార్ అందజేయనున్నట్లు

మిగతా 2లో

## మాజీ ప్రధాని మన్మోహన్ కన్నుమూత

- ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ మృతి
- ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా కీలక భూమిక
- పలువురు ప్రముఖుల సంతాపం



**న్యూఢిల్లీ,ప్రజాక్షేత్రం**

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) కన్నుమూశారు. గురువారం సాయంత్రం ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. గురువారం రాత్రి 9:15 నిమిషాలకు మన్మోహన్ చనిపోయినట్లు ప్రకటించారు. అంతకముందు మన్మోహన్ అస్వస్థతకు గురి కాగానే రాత్రి 8 గంటలకు ఎయిమ్స్‌కు తరలించి అత్యవసర విభాగంలో చికిత్స అందించారు. చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలారు. దేశంలో ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన వ్యక్తిగా నిలిచిన మన్మోహన్ సింగ్.. అక్టోబర్ 1991లో తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. 1991 నుంచి 1996 వరకు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా పని చేసిన ఆయన.. ఆ తర్వాత 2004 నుంచి 2014 వరకు పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించారు. దేశాన్ని సుదీర్ఘకాలంపాటు పాలించిన ప్రధానుల్లో ఒకరిగా నిలిచారు.మన్మోహన్ సింగ్ సెప్టెంబర్ 26, 1932లో అప్పటి అవిభక్త భారతదేశంలోని ప్రస్తుత పాకిస్తాన్ పంజాబ్ లోని గాహ్‌లో జన్మించారు. ఆక్స్‌ఫర్ యూనివర్సిటీ నుంచి ఎకనామిక్స్‌లో డాక్టరేట్ పొందారు. ప్లానింగ్ కమిషన్ చీఫ్‌గా, ఎకనామిక్ అడ్వైజర్‌గా భారత ప్రభుత్వంలో కీలక పదవుల్లో పనిచేశారు. 1991లో అప్పటి పీవీ నరసింహరావు ఆయనను తన మంత్రివర్గంలో ఆర్థిక మంత్రిగా తీసుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన వ్యక్తిగా, సంస్కరణలకు శ్రీకారం చుట్టిన వ్యక్తిగా మన్మోసింగ్ ఘనత వహించారు. 2004 నుంచి 2014 వరకు యూపీఏ హయాంలో పదేళ్లపాటు భారత ప్రధానిగా పనిచేశారు. ఈ సంవత్సరం ప్రారంభంలో రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేశారు. 33 సంవత్సరాల తర్వాత ఎగువ సభలో తన రాజకీయ ప్రస్థానాన్ని ముగించారు. పీవీ.నరసింహారావు నేతృత్వంలోని ప్రభుత్వంలో జూన్ 1991లో ఆర్థిక మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అస్సాం నుంచి ఎగువ సభలో ఐదు పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. 2019లో రాజస్థాన్‌కు మారారు. పార్లమెంటులో పెద్ద నోట్ల రద్దును మన్మోహన్ సింగ్ వ్యతిరేకించారు. దీన్ని 'వ్యవస్థీకృత దోపిడీ మరియు చట్టబద్ధమైన దోపిడీ'గా మన్మోహన్ అభివర్ణించారు.మన్మోహన్ మృతికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని మోడీ, సోనియాగాంధీ, మల్లికార్జున ఖర్గే,రాహుల్ గాంధీ, ప్రియాంక, రాబర్ట్ వాద్రా, సిఎం రేవంత్ రెడ్డి తదితరులు సంతాపం ప్రకటించారు. ఆయన దేశానికి సేసిన సేవలను కొనియాడారు.

## మహా కుంభ మేళాకు భారీగా ఏర్పాట్లు

- ముఖ్య అతిథుల కోసం ప్రత్యేకంగా విభాగాలు
- అడర్ టన్నెట్ డ్రోన్లతో ప్రమాదాల నివారణ చర్యలు



2లో

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు



**హైదరాబాద్, ప్రజాక్షేత్రం:**

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరుకున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేం టని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతు న్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## జన గణనలో కుల గణన చేపట్టాలి

- జనాభా దామాషా ప్రకారం పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం
- సీడబ్ల్యూసీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో



## తెలంగాణలో భిన్నమైన వాతావరణం



**హైదరాబాద్,ప్రజాక్షేత్రం**

తెలంగాణలో భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడ్డాయి. మంగళవారం నుంచి రాత్రి ఉష్ణోగ్రతలు పెరుగుతుండగా, పగటిపూట టెంపరేచర్లు భారీగా పడిపోతున్నాయి. చాలా జిల్లాల్లో పగటి పూట ఉష్ణోగ్రతలు 25 డిగ్రీలుగా రికార్డయ్యాయి. మహబూబాబాద్, ములుగు, వరంగల్ జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. హైదరాబాద్ నగరంలో నిన్నటి నుంచి చిరుజల్లులు పడుతున్నాయి. వాతావరణం చల్లగా మారిపోయింది.

## శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

- అభిమానులను కంట్రోల్ చేయాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే
- బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేదే లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

2లో



ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
శుక్రవారం 27 డిసెంబర్ 2024

# మనమంతా కలసి పనిచేద్దాం రండి..

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలని చెప్పారు. డ్రగ్స్ క్యాంపెయిన్, మహిళా భద్రత క్యాంపెయిన్‌లో చొరవ చూపాలని, టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంను ప్రమోట్ చేయాలని సిఎం సూచించారు. ఈ క్రమం లో సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే తమ ముఖ్య ఉద్దేశమని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం సహకారం అందిస్తుం దని భరోసానిచ్చారు. సినీ ప్రముఖులతో సీఎం భేటీ గురువారం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని ముఖ్యమంత్రి సినీ పెద్దలకు సూచించారు. బంజారాహిల్స్‌లోని పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్‌రాజు ఆధ్వర్యంలో సుమారు 50 మంది సీఎంతో సమావేశమయ్యారు. ఈ భేటీకి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, డీజీపీ జితేందర్ తదితరులు హాజరయ్యారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో దీనికి ప్రాధాన్యం ఏర్పడింది. సమావేశం ప్రారంభంలో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన వీడియోను సినీ ప్రముఖుల ఎదుట సీఎం ప్రదర్శించారు. అనంతరం పలువురు సినీ పెద్దలు తమ అభిప్రాయాలను ముఖ్యమంత్రితో పంచుకున్నారు. ప్రభుత్వం వైఖరిని సీఎం వారికి వివరించారు.'ప్రభుత్వం ఇండస్ట్రీతోనే ఉంది. శాంతి భద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. అభిమానుల్ని కంట్రోల్ చేసుకోవాల్సిన బాధ్యత సెలబ్రిటీలదే. తెలంగాణ అభివృద్ధిలో పరిశ్రమ సామాజిక బాధ్యతతో వ్యవహరించాలి. మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన, మహిళా భద్రతపై ప్రచారంలో సినీ ప్రముఖులు చొరవ చూపాలి. ఆలయ పర్యటకం, ఎకోటూరిజంను ప్రచారం చేయాలి. ఇన్వెస్ట్‌మెంట్ల విషయంలోనూ ఇండస్ట్రీ సహకరించాలి. ఇకపై బౌన్సర్ల విషయంలో సీరియస్‌గా ఉంటాం' అని ముఖ్యమంత్రి రేవంత్ తేల్చి చెప్పారు. సినీ పరిశ్రమ సమస్యలను ప్రముఖులు మా దృష్టికి తెచ్చారు. అనుమానాలు, అపోహలు, ఆలోచనలు పంచుకున్నారు. మా ప్రభుత్వం ఇండస్ట్రీకి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. సినీ పరిశ్రమను ప్రోత్సహించడమే మా ముఖ్య ఉద్దేశం. 8 సినిమాలకు మా ప్రభుత్వం స్పెషల్ జీవోలు ఇచ్చింది. పుష్ప సినిమాకు పోలీసు గ్రౌండ్ ఇచ్చాం. తెలుగు ఇండస్ట్రీకి ఒక బ్రాండ్ సృష్టించాలనే ఈ నిర్ణయం తీసుకున్నాం. ఐటీ, ఫార్మాతో పాటు మాకు ఈ రంగం కూడా ముఖ్యమే. తెలంగాణలో అవార్డులు ఇవ్వడం లేదని తెలిసి గద్దర్ అవార్డును తీసుకొచ్చాం. ప్రభుత్వానికి, పరిశ్రమకు మధ్యవర్తిగా ఉండాలని దిల్ రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించాం. సినీ పరిశ్రమ సమస్యల పరిష్కారం కోసం మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశాం. పరిశ్రమ కూడా కమిటీని ఏర్పాటు చేసుకోవాలి. హాలీవుడ్, బాలీవుడ్ హైదరాబాద్ వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. నగరంలో పెద్ద సదస్సులు నిర్వహించి ఇతర సినీ పరిశ్రమలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాం. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ





ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తున్నాం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేసి నైపుణ్యాలను పెంచి ఉద్యోగాలు కల్పిస్తున్నాం. ఇండస్ట్రీకి ఏం చేసినా కాంగ్రెస్ ప్రభుత్వాలే చేశాయి. ఆ వారసత్వాన్ని మేమూ కొనసాగిస్తాం. తెలుగు పరిశ్రమ తెలుగుకే పరిమితం కాకుండా అంతా కలిసి అభివృద్ధి చేద్దాం' అని సీఎం వివరించారు. సినీ పరిశ్రమ అభివృద్ధి, సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందని.. ఆ మేరకు సినీ ప్రముఖులకు భరోసా ఇచ్చినట్లు ఆ తర్వాత ముఖ్యమంత్రి 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. 'ప్రభుత్వం మూలధన పెట్టుబడులు కల్పిస్తేనే మన సినీ పరిశ్రమ ప్రపంచ స్థాయికి ఎదుగుతుంది. హైదరాబాద్ ప్రపంచ సినిమా రాజధాని కావాలనేదే మా కోరిక. యూనివర్సల్ లెవల్‌లో స్టూడియో సెటప్‌లు ఉండాలి' అని తెలిపారు. మర్రి చెన్నారెడ్డి, అక్కినేని వల్లే పరిశ్రమ హైదరాబాద్‌కు వచ్చిందని దర్శకుడు త్రివిక్రమ్ చెప్పారు. 'తెలంగాణలో అద్భుతమైన పర్యటన ప్రదేశాలున్నాయి.
ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌ను హైదరాబాద్‌లో నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అందరు సీఎంలూ పరిశ్రమను బాగానే చూసుకున్నారు. ఈ ప్రభుత్వం కూడా మాకు ప్రోత్సాహం అందిస్తోంది. దిల్‌రాజును ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నియమించడం హర్షణీయం అని దర్శకుడు రాఘవేంద్రరావు అన్నారు. 'నేను చిన్నప్పటి నుంచి పరిశ్రమను చూస్తున్నా. హైదరాబాద్‌ను మరో స్థాయికి తీసుకెళ్లాలి. చిన్న చిన్న విషయాలను పట్టించుకోవద్దని నిర్మాత శ్యాంప్రసాద్ రెడ్డి అన్నారు. సంధ్య థియేటర్ ఘటన మమల్ని ఎంతగానో బాధించింది. ఎన్నికల ఫలితాల మాదిరిగానే సినిమా రిలీజ్ ఫస్ట్‌డే ఉంటుంది. సినిమా రిలీజ్‌లో పోటీ వల్లే ప్రమోషన్ కీలకంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా సినిమాలు విడుదలవుతున్నందున విస్తృతంగా ప్రమోషన్లు చేస్తున్నాం అని మురళీ మోహన్ అన్నారు. ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది. ప్రభుత్వం సాయంతోనే ఆ రోజుల్లో సినీ పరిశ్రమ చెన్నై నుంచి హైదరాబాద్‌కు వచ్చింది. నెట్‌ఫ్లిక్స్, అమెజాన్ సహా అన్ని ఏజెన్సీలకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా ఉండాలి. నగరాన్ని ఇంటర్నేషనల్ ఫిల్మ్ డెస్టినేషన్‌గా చేయాలనేది మా కల అని నిర్మాత దగ్గుబాటి సురేశ్ బాబు అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశం అనంతరం ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు మీడియాతో మాట్లాడారు. సీఎంతో చర్చించిన విషయాల గురించి తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధే ఈ మీటింగ్ ముఖ్య ఉద్దేశం అని అన్నారు. తెలుగు సినిమా స్థాయిని పెంచేందుకు ముఖ్యమంత్రి తమకు కొన్ని విషయాల్లో దిశా నిర్దేశర చేశారని చెప్పారు. ఇటీవలి కాలంలో పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం ఏర్పడిందనే ప్రచారం జరిగిందని, అదంతా కేవలం అపోహ మాత్రమేనని స్పష్టం చేశారు. త్వరలోనే మరోసారి ముఖ్యమంత్రితో భేటీ అవుతామని చెప్పారు.
తెలుగు సినీ పరిశ్రమ పట్ల తనకు ఉన్న విజన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాతో పంచుకున్నారు. తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం, పరిశ్రమ కలిసి పనిచేయాలనే దానిపై ఆయన చర్చించారు. అందుకు అనుగుణంగా మేమంతా కలిసి వర్క్ చేస్తాం. ఇండియన్ సినిమా వాళ్లే కాకుండా హాలీవుడ్ వాళ్లు కూడా హైదరాబాద్‌లో షూటింగ్స్ చేసుకునేలా ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనే విషయంపై చర్చించారు. దానిపై చిత్రపరిశ్రమ మొత్తం మరోసారి చర్చించుకుని ఎఫ్‌డీసీ ద్వారా ఆయనకు సలహాలు, సూచనలు ఇస్తాం. హైదరాబాద్‌ను సినిమా ఇండస్ట్రీకి ఇంటర్నేషనల్ హబ్‌గా మార్చేందుకు అడుగులు వేస్తాం. డ్రగ్స్ విషయంలో ప్రభుత్వానికి సహకరిస్తాం. ఈ మధ్య జరిగిన కొన్ని అనివార్య సంఘటనల వల్ల పరిశ్రమ, ప్రభుత్వం మధ్య దూరం పెరిగిందనే ప్రచారం జరుగుతోంది. అది అపోహ మాత్రమే. ఎఫ్‌డీసీ ఛైర్మన్‌గా నేను బాధ్యతలు తీసుకుని వారం రోజులు అయింది. యూఎస్ వెళ్లి రాగానే ముఖ్యమంత్రిని కలిశాను. ఇండస్ట్రీ అభివృద్ధి మాత్రమే ఇక్కడ విషయం. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్లు అనేది చిన్న విషయం. అది ముఖ్యం కాదు. ఇంటర్నేషనల్‌గా తెలుగు చిత్రపరిశ్రమను అభివృద్ధి చేయడం అనేది అజెండా' అని దిల్ రాజు తెలిపారు.

## జన గణనలో కుల గణన చేపట్టాలి

బెళగావి,ప్రజాక్షేత్రం

జన గణనలో కుల గణన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించారు... కుల గణనలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని సీఎం తెలిపారు. బెళగావిలో గురువారం జరిగిన సీడబ్ల్యూసీ సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. కులగణన చేపట్టడం ద్వారా తెలంగాణ దేశానికే మార్గదర్శిగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం వచ్చే ఏడాది దేశవ్యాప్తంగా చేపట్టనున్న జన గణనలో కులగ ణన కూడా చేపట్టాలని కాంగ్రెస్ పోరాటం చేయాలని ఆయన సూచించారు. ఈ విషయంలో సీడబ్ల్యూసీ ఒక తీర్మాన చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. రేవంత్ రెడ్డి ప్రతిపాదన మేరకు సీడబ్ల్యూసీ ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించింది.
త్వరలో చేప్టటనున్న నియోజకవర్గాల పునర్విభజనలోనూ ఏఐసీసీ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభిప్రాయప డ్డారు. జనాభా ప్రాతిపదికన నియోజకవ ర్గాల పునర్వి భజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలు ఎక్కువగా నష్టపోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈ విషయంలో ఏఐసీసీ వ్యూహాత్మకంగా వ్యవహరించి అత్యంత జాగ్రత్తగా ముందడుగు వేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మహిళా బిల్లు కొలిక్కి వచ్చిన నేపథ్యంలో దానిపై కాంగ్రెస్ పార్టీనే ఎక్కువగా ప్రచారం చేయాల్సి ఉందని సీఎం సూచించారు. మహిళా బిల్లు విషయం లోనూ బీజేపీ రిజర్వేషన్లను తనకు అనుకూలంగా చేసుకునే అవకాశాలున్నందున కాంగ్రెస్ అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సీఎం అన్నారు..

**- కుల గణనతో విప్లవాత్మకమైన మార్పులు....**

**మహేశ్ కుమార్ గౌడ్, పీసీసీ అధ్యక్షులు**

రాహుల్ గాంధీ ఆలోచనలతో చేపట్టాలని నిర్ణయించిన కులగణన తో దేశంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఇది దేశం అంత స్వాగతించాల్సిన అంశమని అన్నారు. కులాల పేరిట, మతాల పేరిట రాజకీయాలు చేస్తూ దేశాన్ని విభజించి పాలిస్తూ రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ కుటిల రాజకీయ ఎత్తుగడలకు కులగణన చెంపపెట్టు లాంటిదని అన్నారు.కులగణనకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి దానిని ప్రారంభించడం ద్వారా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశానికి ఆదర్శంగా నిలిచిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.
బెళగావి సీడబ్ల్యూసీ సదస్సులో ఆయన ప్రసంగించారు. అత్యంత పకడ్బందీగా అన్ని వర్గాల ఆలోచనలను స్వీకరించి ఒక అద్భుతమైన ప్రశ్నావళి రూపొందించి తెలంగాణలో కుల గణన సర్వే చేపట్టామని, ఇప్పటికే 90 శాతం పూర్తయిందని ఆయన చెప్పారు.
బీజేపీ రాజ్యాంగాన్ని, చరిత్ర ను తిరగరాయలని చూస్తోందని ఆయన మండిపడ్డారు.
ఇలాంటి తరుణంలో దేశానికి సేవలు, త్యాగాలు చేసిన కాంగ్రెస్ పార్టీ చరిత్ర కారుల, త్యాగ పురుషుల జీవితాలను నేటి తరానికి వివరించాల్సి ఉందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు.
సరిగ్గా వంద ఏళ్ల క్రితం ఇదే బెళగావిలో మహాత్మా గాంధీని సీడబ్ల్యూసీ ఏఐసీసీ అధ్యక్షునిగా ఎన్నుకుందనియ ఆయన గుర్తు చేశారు.
ఆ తర్వాత కాలంలో ఏ పదవిని స్వీకరించకపోయినప్పటికీ ప్రపంచమంతా నేటికీ ఆయన సిద్ధాంతాలను అనుసరించడానికి ఆయన పాటించిన విలువలు, ఆదర్శప్రాయమైన జీవనమే కారణమని పీసీసీ అధ్యక్షుడు కొనియాడారు.

# రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాలు

### - టాటా గ్రూప్‌సంస్థల ద్వారా కల్పనకు నిశ్చయం
### - టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్

ముంబయి,ప్రజాక్షేత్రం



రాబోయే ఐదేళ్లలో టాటా గ్రూప్‌సంస్థల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని టాటా గ్రూప్ ఛైర్మన్ ఎన్ చంద్రశేఖరన్ అన్నారు. తయారీ రంగంలో త్వరలో భారత్‌లో స్వర్ణయుగం రాబోతోందని చెప్పారు. రాబోయే ఐదేళ్లలో 5 లక్షల ఉద్యోగాల కల్పన తమ లక్ష్యమని పేర్కొన్నారు. బ్యాటరీలు, సెమీ కండక్టర్లు, విద్యుత్ వాహనాలు, సోలార్ వంటి రంగాల్లో పెద్ద ఎత్తున ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు. అంతర్జాతీయంగా భౌగోళిక, రాజకీయ అనిశ్చితులు 2024 సంవత్సరాన్ని అనూహ్య సంవత్సరంగా మార్చేశాయని పేర్కొన్నారు. కొత్త ఏడాదిలోకి అడుగుపెడుతున్న వేళ ఇయర్ ఎండ్ నోట్‌ను విడుదల చేశారు. 2024 సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా భౌగోళికంగా, రాజకీయంగా అస్థిర పరిస్థితులు నెలకొన్నాయని చంద్రశేఖరన్ పేర్కొన్నారు. ఇవి ప్రపంచ స్థూల ఆర్థిక ముఖచిత్రాన్నే మార్చి వేశాయన్నారు. ఉక్రెయిన్, గాజా, సూడన్‌లో నెలకొన్న యద్ధ వాతావరణం, బంగ్లాదేశ్, దక్షిణ కొరియాలో ప్రజా ఆందోళనలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. భవిష్యత్‌లోనూ ఇమ్మిగ్రేషన్, టెక్నాలజీ, ప్రపంచ వాణిజ్యం వంటి అంశాల్లో సవాళ్లు ఎదురుకానున్నాయని పరోక్షంగా ట్రంప్ పాలన గురించి ప్రస్తావించారు. వయో భారంతో అక్టోబర్ 9న దూరమైన రతన్ టాటా గురించీ తన లేఖలో ప్రస్తావించారు. తనదైన వ్యక్తిత్వం, దూరదృష్టి, వ్యూహాలతో టాటా గ్రూప్ వ్యాపార నమూనాను సమూలంగా మార్చివేసిన రతన్ టాటా ఈ ఏడాదే దూరం కావడం బాధాకరమని పేర్కొన్నారు. ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. వ్యక్తిగతంగా తాను ఓ మార్గదర్శకుడిని కోల్పోయానంటూ ఆవేదన వ్యక్తంచేశారు. అదే విధంగా 2024లో గ్రూప్ సాధించిన ఘనతలను ఈ సందర్భంగా ప్రస్తావించారు.

## బీఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్టు

హైదరాబాద్, ప్రజాక్షేత్రం

బీఆర్ఎస్ సీనియర్ నేత, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ ఛైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టు సమయంలో దురుసుగా ప్రవర్తించారంటూ ఎర్రోళ్ల శ్రీనివాస్‌పై పోలీసులు కేసు నమోదుచేశారు. ఈనేపథ్యంలో గురువారం ఉదయం నోటీసులు ఇచ్చేందుకు మారేడ్‌పల్లిలోని ఆయన నివాసానికి టాస్క్‌ఫోర్స్ పోలీసులు చేరుకు న్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున్న శ్రీనివాస్ నివాసానికి చేరు కున్నారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని మాసబ్‌ట్యాంక్ పీఎస్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్యా యంగా, అక్రమంగా అరెస్టు చేస్తున్నదని విమర్శించారు. ప్రశ్నించిన వారిని కాంగ్రెస్ సర్కార్ వేధిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. 14 ఏండ్లపాటు ఉద్యమంలో పాల్గొన్నానని, ఎస్సీ, ఎస్టీ కమిషన్ ఛైర్మన్‌గా పనిచేశానని చెప్పారు. తెల్లవారుజామున వచ్చి ఇంటి డోర్లు కొట్టడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం కుట్రపూరితంగా కేసులు పెడుతున్నదని మండిపడ్డారు. ఎన్నికేసులు పెట్టినా, ఎంత నిర్బంధం విధించినా ప్రశ్నిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు.

## మహాకుంభమేళాకు భారీగా ఏర్పాట్లు

అలహాబాద్,ప్రజాక్షేత్రం:

మహాకుంభమేళ.. 12 ఏళ్లకు నిర్వహించే వేడుక. సాధు వులు, భక్తులు, పర్యాటకులు భారీగా కుంభమేళా కు తరలివస్తారు. ఈసారి 45 కోట్ల మంది రావచ్చనే అంచ నాల మేరకు యూపి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. .అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లపై దృష్టి పెట్టింది. ఈ వేడుకను విజయవంతం చేసేందుకు ఈసారి విరివిగా ఆధునిక టెక్నాలజీని వాడుతున్నారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు ప్రయాగ్ రాజ్‌లో జరిగే మహాకుంభమేళాకు ఉత్తరప్రదేశ్ సర్కార్ పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోంది. ప్రత్యేకంగా హైఎండ్ టెక్నాలజీని వాడుతున్నారు. అండర్ వాటర్ డ్రోన్లను అందుబా టులోకి తెస్తున్నారు. సీసీ కెమెరా నిఘా నేత్రాలు ఎటూ వుంటాయి. ఐతే ఈసారి సరికొత్తగా అండర్‌వాటర్ డ్రోన్లను వినియోగించబోతున్నారు. ట్రయిల్స్ కూడా నిర్వహించారు.ఎవరైనా నీళ్లలో మునిగిపోతే వెంటనే గుర్తించే వారిని కాపాడేలా అండర్ వాటర్ డ్రోన్లను వినియోగంలోకి తెస్తున్నారు. ఇప్పటికే ప్రయాగ్‌రాజ్‌లో పర్యాటకుల వసతి సహా భద్రత కోసం పకడ్బందీ ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తలెత్తకుండా .. మహాకుంభమేళ-2025ని విజయవంతం చేసేలా చర్యలు చేపడుతున్నారు. అధికారులు.ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించనున్న మహా కుంభ మేళా 2025 సందర్భంగా భారతదేశం నుంచి మాత్రమే కాదు విదేశాల నుంచి కూడా లక్షలాది మంది భక్తులు అలాగే భారీ సంఖ్యలో సెలబ్రేటీలు పాల్గొనే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఈ మహా కుంభ మేళాలో పాల్గొనే ప్రముఖులందరికీ ఆహ్లాదక రమైన అనుభూతిని అందించడానికి, వారి బస, ఇతర ప్రోటోకాల్‌లకు సంబంధించిన సౌకర్యాలు కల్పించ డానికి సన్నాహాలు చేయబడ్డాయి. మహాకుంభమేళా 2025 మొదటి ప్రధాన స్నానోత్సవం (పుష్య మాసం పౌర్ణమి) నుండి అంటే 13 జనవరి 2025న ప్రారంభమవుతుంది. చివరి ప్రధాన స్నానోత్సవం (మహాశివరాత్రి) 26 ఫిబ్రవరి 2025న జరగనుంది. ఈ మహా కుంభ మేళాను మొత్తం 45 రోజుల పాటు నిర్వహించను న్నారు.మహా కుంభమేళా జరిగే సమయంలో యాత్రికులు, పర్యాటకులు, భారతదేశం, విదేశాల నుంచి ప్రముఖులు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులు వస్తారు. జాతర ప్రాంతంలో విశిష్ట/అతి విశిష్ట వ్యక్తుల రాక సమయంలో సౌలభ్యం కోసం, 24 గంటల పాటు అందుబాటులో ఉండేలా కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. ఇక్కడ అధికారు లు, ఉద్యోగులు మోహరించనున్నారు. జాతరకు వచ్చే ప్రముఖుల ప్రోటోకాల్ ఏర్పాట్ల కోసం ప్రభుత్వ స్థాయిలో ముగ్గురు అదనపు జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు డిప్యూటీ జిల్లా మెజిస్టేట్లు, ముగ్గురు నాయబ్ తహసీ ల్దార్లు, నలుగురు అకౌంటెంట్లను నియమించారు. దీనితో పాటు డిప్యూటీ కలెక్టర్ స్థాయి అధికారులను మొత్తం 25 సెక్టార్‌లలో సెక్టార్ మేజిస్ట్రేట్‌లుగా నియ మించారు. వారు వారి సంబంధిత రంగాలలో ప్రోటో కాల్ ఏర్పాట్లను నిర్ధారిస్తారు. ప్రత్యేక ప్రముఖులకు ప్రోటోకాల్ ప్రకారం మహా కుంభ మేళా -2025 సంద ర్భంగా 50 మంది టూరిస్ట్ గైడ్‌లను , ఇతర సహాయక సిబ్బందిని నియమించడం కూడా జరుగుతుంది. జాత రకు వచ్చే ప్రముఖులకు వసతి సౌకర్యాలు కల్పించేం దుకు జాతర ప్రాంతంలో ఐదు చోట్ల 250 టెంట్ల సామర్థ్యంతో సర్క్యూట్ హౌస్ లను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే విశిష్ట, అతి విశిష్ట ప్రముఖుల సౌక ర్యార్థం టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా 110 కాటేజీలతో కూడిన టెంట్ సిటీ, ఉత్తరప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నారు. 2200 కాటేజీలతో టెంట్ సిటీని అభివృద్ధి చేస్తున్నారు. దీని బుకింగ్ ప్రయాగ్‌రాజ్ ఫెయిర్ అథారిటీ ద్వారా చేయబడుతుంది. దీనిని వెబ్‌సైట్ ద్వారా నావిగేట్ చేయవచ్చు. నదిలో స్నానానికి ఘాట్ సిద్ధం చేయడమే కాదు.. జెట్టీ, మోటారు బోటు సౌకర్యం కల్పించను న్నా రు. జాతర ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వానికి చెందిన మొత్తం 15 శాఖలు తమ సొంత శిబిరాలను నిర్మించు కున్నాయి, వీటిలో శాఖల అధికారులు రాక బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన మొత్తం 21 శాఖలు జాతర ప్రాంతంలో తమ సొంత శిబిరాలను ఏర్పాటు చేశాయి, అందులో డిపార్ట్‌మెంటల్ అధికారులు వచ్చే సమయంలో బస చేసేందుకు కాటేజీలు ఏర్పాటు చేశారు. అంతేకాదు జిల్లా పరిపాలన అధికారులు ప్రయాగ్‌రాజ్‌లో అందుబాటులో ఉన్న 21 అతిథి గృహాలలో వీఐపీలు వసతి కోసం మొత్తం 314 గదులను ఏర్పాటు చేశారు.

## శాంతిభద్రతల్లో రాజీపడే ప్రసక్తే లేదు

హైదరాబాద్, ప్రజాక్షేత్రం

శాంతి భద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని, అభిమానులను నియంత్రించాల్సిన బాధ్యత సెలబ్రిటీలదేనని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఇకపై బౌన్సర్లపై విషయంలో సీరియస్‌గా ఉంటామన్నారు. టికెట్ల పెంపు, బెనిఫిట్ షోలకు అనుమతి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. అసెంబ్లీలో చేసిన ప్రకటనకే కట్టుబడి ఉంటామన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సినీ ప్రముఖులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సినీ పరిశ్రమకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పరిశ్రమ అభివృద్ధికి, ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రజా ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో సినీ పరిశ్రమ సామాజిక బాధ్యతతో ఉండాలని చెప్పారు. మహిళల భద్రత, డ్రగ్స్ వ్యతిరేక ప్రచారంలో చొరవ చూపాలన్నారు. టెంపుల్, ఎకో టూరిజం ప్రమోట్ చేయాలని సూచించారు. పెట్టుబడుల విషయంలోనూ సినీ పరిశ్రమ సహకరించాలన్నారు. అన్ని అనుమతులుఉంటేనే సినీ ఇంవెంట్లు నిర్వహించుకోవాలని తెలిపారు. తెలంగాణ రైజింగ్‌లో ఇండస్ట్రీ సోషల్ రెస్పాన్స్‌బిలిటీతో ఉండాలన్నారు. ఒక మహిళ ప్రాణం పోవడంతోనే సంధ్య థియేటర్ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకున్నదని చెప్పారు. ఎవరిపై ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టలేదన్నారు.

## మహారాష్ట్రలో ఓటర్ల జాబితా కుట్ర

### - బిజెపి గెలుపు వెనక సిఇసి ఉంది
### - బెళగావి సదస్సులో రాహుల్ ఆరోపణలు



బెంగళూరు,ప్రజాక్షేత్రం

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అగ్ర నేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. బెళగావిలో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో రాహుల్ మాట్లాడారు. ఓటర్ల జాబితాలో కుట్ర జరిగిందని ఆరోపించారు. 2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత మహారాష్ట్రలోని 118 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 72 లక్షల మంది కొత్త ఓటర్లు చేరారని తెలిపారు. ఆ నియోజకవర్గాల్లో 102 స్థానాలను బీజేపీ గెలుచుకుందని వెల్లడించారు. ఓటర్ల జాబితాలో మార్పులు కారణంగానే బీజేపీ ఎన్ని స్థానాలు గెలుచుకుందని పేర్కొన్నారు. మహారాష్ట్ర ఫలితాల వెనుక సీఈసీ పాత్ర అనుమానాస్పదంగా ఉందని ధ్వజమెత్తారు. మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ ప్రతినిధి బృందం.. ఎన్నికల సంఘాన్ని కలిసి ఆందోళన వ్యక్తం చేసింది. ఓటర్ల జాబితాలోని వ్యత్యాసాలను, ఓటర్ల సంఖ్య అసాధారణంగా పెరగడాన్ని ఎత్తి చూపించింది. లోక్‌సభ ఎన్నికల తర్వాత 47 లక్షల మంది ఓటర్లు కొత్తగా చేరారని చేపించింది. అయితే కాంగ్రెస్ ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. కేవలం 2 శాతం మందే కొత్తగా చేరారని తెలిపింది. కొత్త ఓటర్లంతా 18-19 వయసు వారని పేర్కొంది.మహారాష్ట్రలో మొత్తం 288 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. మహాయుతి కూటమి 230 స్థానాలు గెలుచుకుంది. బీజేపీ 132, శివసేన 57, ఎన్సీపీ 41 స్థానాలు గెలుచుకుంది. కాంగ్రెస్ కేవలం 16 స్థానాలే గెలుచుకుంది. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ (92) తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన ఆరోగ్యం క్షీణించడంతో దిల్లీ ఎయిమ్స్‌కి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, పలువురు కాంగ్రెస్ నేతలు ఆస్పత్రి వద్దకు చేరుకున్నారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ఎయిమ్స్ వద్ద భద్రతను పెంచా రు.

# నేర్మట నుండి శేరిగూడెం లింకురోడ్డును బాగు చేయాలి

- సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ
- గ్రామీణ ప్రాంతాల్లో లింకు రోడ్లకు నిధులు మంజూరు చేయాలి



**చండూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

నేర్మట నుండి శేరిగూడెం రోడ్డు బాగు చేయాలని, తక్షణమే ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గురువారంసిపిఎం నాయకులు, గ్రామస్తులతో కలిసి ఈరోడ్డుని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నేర్మట నుండిశేరిగూడెం రోడ్డు బాగు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ రోడ్డు వెంట 200 కుటుంబాల రైతులకుఈ రోడ్డు అవసరమని,ఈ రోడ్డు అద్వానంగా తయారు కావడంతో ఈ దారి వెంట నడవాలంటే బిక్కుబిక్కుమంటూ భయపడుతున్నారనిఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ గ్రామానికిచుట్టుపక్కల ప్రాంతాలైన పుల్లెంల, లెంకలపల్లి, శేరిగూడెం, గొల్లగూడెం గ్రామాలకు లింకు రోడ్లు లేకపోవడంతోప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా వేరే ప్రాంతాల నుండి వచ్చిన పాదాచారులకు కూడా ఈ లింకు రోడ్లు బాగు చేయకపోవడంతో ఈ దారి వెంట నడవాలంటే తీవ్ర భయాందోళనకు గుర వుతున్నారని ఆయన అన్నారు. తక్షణమేరాష్ట్ర రోడ్ల మరమ్మతులకు నిధులు మంజూరు చేసి, ఈ రోడ్లను బాగు చేయాలని ఆయన ప్రభుత్వానికి కోరారు. లేనియెడల గ్రామ ప్రజలందరినీ ఏకం చేసి ఈ రోడ్డు బాగు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామనిఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఈరటి వెంకటయ్య, బల్లెం స్వామి, బొమ్మరగొని యాదయ్య, గుయ్యని పండు, గ్రామ ప్రజలుఈరటి శ్రీశైలం, రాములు, లక్ష్మయ్య, ఈరటి యాదయ్య, సైదులు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో న్యూయర్ వేడుకలు జరుపుకోవాలి

- సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య గౌడ్




**కొండాపూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

కొండాపూర్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. నూతన సంవత్సర వేడుకలు నిర్వహిస్తే పోలీస్ అనుమతి తీసుకోవాలని రాత్రి ఒకటి గంటల వరకు వేడుకలు పూర్తి చేయాలని తెలిపారు. మారక ద్రవ్యాలు అమ్మిన, తరలించిన, సేవించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామనిఅన్నారు.ఈ సమావేశంలో సీఐ. డి వెంకటేశం. కొండాపూర్ పోలీస్ సిబ్బంది వున్నారు.

## బంగారు వ్యాపారికి మాతృవియోగం పరామర్శించిన జేఏసీ నాయకులు




**ఆళ్లగడ్డ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోగల పెద్ద చింతకుంట్ల గ్రామానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి హసన్ బాషా కు గురువారం మాతృ యోగం కలిగింది. విషయం తెలుసుకున్న ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష కమిటీ సభ్యులతో పాటు హ్యూమన్ రైట్స్ సంస్థ ప్రతినిధి కాజీ గౌస్, మరియు కాంగ్రెస్ పార్టీ ఆళ్లగడ్డ నియోజకవర్గం ఇంచార్జ్ బరగొడ్ల హుస్సేన్ భాష, చాంద్ భాష తదితరులు బంగారు వ్యాపారి హసన్ ను పరామర్శించి తమ సంతాపం తెలియజేశారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. అలాగే మృతురాలి కొరకు బీరువాళ్ళ భాషా ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించి ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ప్రత్యేక ప్రార్థనలను చేశారు.

## ఎద్దులను అక్రమంగా తరలిస్తున్న వాహనం సీజ్ చేసిన ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం

-ఎద్దులను ఉలిగోగుల గోశాలకు తరలింపు



**ప్రత్తిపాడు డిసెంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

కాకినాడ జిల్లా తుని నుండి రాజమండ్రి వైపు వెళ్తున్న బొలెరో వాహనంలో అక్రమంగా తరలి స్తున్న 8 ఎద్దులను పట్టుకుని ఆ వాహనాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మి కాంతం తెలిపారు. పోలీసు వాహనాన్ని చూసి రాచపల్లి గ్రామం వైపు బొలెరో వాహనాన్ని అతి వేగంతో నడుపుతుండగా చేజ్ చేసి పట్టుకుని మండలంలో గల ఉలిగోగుల గోశాలకు ఎద్దులను తరలించినట్లు ఎస్సై ఎస్. లక్ష్మికాంతం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోవులను, ఎద్దులను, గేదెలను నిర్బంధించి అక్రమంగా తరలించినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసికొంటామని ఎస్సై లక్ష్మికాంతం హెచ్చరించారు.

## వ్యవసాయ కూలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి



**ఆశ్వారావుపేట డిసెంబర్26 (ప్రజాక్షేత్రం):**

అశ్వారావుపేట పర్యటన ముగించుకొని ములకలపల్లికి వెళ్తున్న మంత్రి పొంగులేటి మార్గమధ్యంలో పొలాల్లో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలతో గురువారం ముచ్చటించారు. కూలీలతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సంక్రాంతి నాటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని నచ్చినట్టు కట్టుకోమని హామీ ఇచ్చారు. అలాగే చేతికి గాజులు వేయించుకోమని చెప్పి మహిళలకు మంత్రి కొంత నగదును అందించారు.

## 10 లక్షల రూపాయలు దొంగలించిన నిందితులు అరెస్టు

- సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్న పోలీసులు
- వాణిజ్య సముదాయల దగ్గర వ్యాపారస్తులు సీసీ కెమెరాలు చేసుకోవాలి
- సంగారెడ్డి డి.ఎస్.పి సత్తయ్య



**కొండాపూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

మునిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నేషనల్ హైవేపక్కన వున్నా తాజ్ ధాబా వద్ద 10 లక్షల రూపాయలు దొంగలించిన నిందితులను అరెస్టు చేసి గురువారం రిమాండ్ కు తరలించారు. కొండాపూర్ పోలీస్ స్టేషన్ లో విలేకరుల సమావేశంలో డీఎస్పీ సత్తయ్య గౌడ్ మాట్లాడుతూ ఎలాంటి దొంగతనాలు చేసిన ఆధునిక పరిజ్ఞానంతో నిందితులను పట్టుకున్నమన్నారు. ఫ్లాట్ కొనుగోలు చేయడానికి అబ్దుల్ వాజీద్ 10 లక్షల రూపాయలు తన కారులో సమకూర్చుకున్నారు. ఈనెల 16-12-2024 వ తేదీన పాటు కొనుగోలు చేయడానికి ఫిర్యాది అబ్దుల్ వాజిద్ అతని స్నేహితులు కలిసి హైదరాబాద్ నుండి బసవ కళ్యాణ్ వెళ్ళుటకు రెడ్ కలర్ బీజ కార్ లో వెళుతూ మార్గమధ్యలో మునిపల్లి మండలంలోని తాజ్ దాబా హెరిటల్ వద్ద భోజనం చేయుటకు ఆగగా ఎవరో గుర్తు తెలియని దొంగలు కారులో ఉన్న పది లక్షల రూపాయలను దొంగలు తీసుకోపోయినారని పోలీస్ స్టేషన్ లో అబ్దుల్ వాజీద్ పిర్యాదు మేరకు ఈ కేసులో కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి వెంకటేష్, మునిపల్లి ఎస్సై ఎం రాజేష్ నాయక్ అతని సిబ్బందితో సీసీ కెమెరాలు తనిఖీ చేసి దొంగలను గుర్తించినారు, అందులో మహ్మద్ అలీ ఖురేషి, అబ్దుల్ వహీద్, మొహమ్మద్ రహీం ఖాన్అ అలియాస్ ఆదిల్ లు ఓల్డ్ సిటీ, హైదరాబాద్ గా గుర్తించి వారిని పట్టుకుని విచారించి , బుదేరా తాజ్ రెస్టారెంట్ వద్ద చేసమని నేరం ను ఒప్పుకున్నారని విలేకరుల సమావేశంలో తెలిపారు. దొంగలించిన, 10,00,000/- నగదును కొండాపూర్ సిఐ డి వెంకటేష్, సి చేసి నేరస్తులను రిమాండ్పై తరలించారు.

## ప్రజాసేవకే తన జీవితం అంకితం

- అసంఘటిత కార్మిక బోర్డు మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి



**నర్సాపూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

పార్టీలకతీతంగా శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గం బి ఆర్ ఎస్ కార్యకర్తలు మండల నాయకులు తన రాజకీయ జీవితం ప్రజలకే అంకితం అని తెలంగాణ రాష్ట్ర అసంఘటిత కార్మిక బోర్డు మాజీ చైర్మన్ బిఆర్ఎస్ నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ ఉమ్మన్నగారి దేవేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం నర్సాపూర్ నియోజకవర్గంలో సందడి వాతావరణం లో ఘనంగా జరిగాయి. తునికి నల్ల పోచమ్మ దేవస్థానం దగ్గర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి భోజనాలు చేశారు. ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ



మాట్లాడుతూ దేవేందర్ రెడ్డి క్రమశిక్షణ గల నాయకుడని పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన వ్యక్తి అని. ఇప్పటి తరం నాయకులు ఈయన ద్వారా ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ జీవితం ప్రజాసేవకే అంకితమని అన్నారు. తనను ఆదరించి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న వారితోపాటు వివిధ మాధ్యమాల ద్వారా తనకు శుభాకాంక్షలు తెలిపిన అభిమానులకు బిఆర్ఎస్ కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నర్సాపూర్ నియోజకవర్గం నుండి వచ్చిన పార్టీల నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

## సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ శంకుస్థాపనలో ముదునూరి



**ప్రత్తిపాడు డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ప్రత్తిపాడు మండలం చిన్న శంకర్లపూడి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ ఏపూరి రామారావు,శ్రీమతి నాగమణి దంపతుల చేతుల మీదగా జరిగిన కార్యక్రమానికి నియోజకవర్గ వైకాపా నేత, ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ కృష్ణంరాజు హాజరయ్యారు. ముదునూరి శంకుస్థాపనలో పాల్గొని కొబ్బరికాయ కొట్టి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం గ్రామంలో నిర్మించడం అభినందనీయమని, ఆలయ నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని, ఆ స్వామి దయతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఐశ్వర్యములతో వర్ధిల్లాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,పిడుగు సత్యనారాయణ,కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు,యాళ్ల యేసు,మాగాపు శివ, అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముద్రగడని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలేశ్వరం వైసీపీ శ్రేణులు



**ఏలేశ్వరం డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ముద్రగడ గిరిబాబుని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం, ఏలేశ్వరం టౌన్ అధ్యక్షులు, మాజీ జడ్పీటీసీ శిడగం వెంకటేశ్వరరావు, నగర పంచాయితీ కో ఆప్షన్ సభ్యులు షేక్ దిల్బర్ హుస్సేన్, వాగు బలరాం, దాకమూరి లోవరాజు కిర్లంపూడిలో ముద్రగడ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముద్రగడ ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై వారితో చర్చించారు. గిరిబాబుని మీరందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్, జువ్విన వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.


# ఆపన్నుల ఆఖరి మజిలీలోనూ ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చేయూత

**విశాఖపట్నం, ఆరిలోవ,డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ఆపద అంటే నేనున్నాంటూ ఎల్లప్పుడూ ముందుండే ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ అధినేత, ప్రముఖ సంఘసేవకులు, సినీ నిర్మాత, టిడిపి నాయకులు, ఏపీ ఫిలిం ఫెడరేషన్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు డా.కంచర్ల అచ్యుతరావు.. ఆపన్నుల ఆఖరి మజిలీలోనూ చేయూతనందిస్తూ.. తన ఉదారతను చాటుకుంటున్నారు. విశాఖ కేంద్రంగా నిర్విరామంగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు తోడుగా ఇపుడు నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా కాలం చేసినా వారి అంత్యక్రియలను కూడా ఈయనే తన సొంత ఖర్చులతో చేయిస్తూ.. స్థానికుల మన్ననలు పొందుతున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందిన వడ్డాది రత్నం కుటుంబ సభ్యులకు చేయూనందించారు. ఇంటి పెద్ద మృతిచెందిన వెంటనే వారి అంత్యక్రియల ట్రస్టు సిబ్బంది ఆధ్వర్యంలోనే చేయించి.. మానవత్వం చాటుకున్నారు. సంతోష కరమైన కార్యక్రమాల్లోనే కాదు.. బాధాకర పరిస్థితుల్లో కూడా డా.కంచర్ల అందిస్తున్న ఆర్థిక చేయూత పలువురిని ఆలోచింప చేస్తున్నది. అంతేకాకుండా కష్టం అంటూ ఎవరు వచ్చినా వారికి లేనదనకుండా.. కాదనకుండా చేస్తున్న సహాయంతో ఎందరికో స్వాంతన కలుగుతున్నది. ఈ సందర్భంగా డా. కంచర్ల అచ్యుతరావు మాట్లాడుతూ.. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా చేపట్టే సేవా కార్యక్రమాల్లో అనాధ శవాలకు అంత్యక్రియలతోపాటు.. నిరుపేద కుటుంబాల్లో ఎవరైనా కాలం చేస్తే వారికి తమవంతు సహకారం అందించేందుకు దహన ఖర్చులు కూడా తామే బరించి కార్యక్రమం చేపట్టేందుకు తమ ట్రస్టు ఇబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. ఎదుటి వారికి సహాయం అందించాలని.. సాధ్యమైనంత వరకూ సేవ చేయాలనే సంకల్పంతోనే.. అన్ని వర్గాల ప్రజలకు తమవంతుగా సేవలను అందిస్తున్నామన్నారు.. ట్రస్టు సిబ్బంది నాగు, సుధీర్ లు మాట్లాడుతూ, ఎక్కడైనా పనిచేస్తే.. జీతం మాత్రమే వచ్చేదని.. కానీ ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టులో పనిచేయడం.. చేపట్టే సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా పుణ్యం కూడా సిద్ధిస్తుందన్నారు. ట్రస్టు చైర్మన్ డా. కంచర్ల అచ్యుతరావు చేపట్టే సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైనందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. మంచి సేవా కార్యక్రమాల్లో తమను భాగస్వాములను చేసినందుకు తాము తమ సర్ కి రుణపడి ఉంటామని చెప్పుకొచ్చారు. ఉపకార్ ఛారిటబుల్ ట్రస్టు ద్వారా సేవలు పొందుతున్న వారంతా నిర్వాహకులు మరింతగా నిరుపేదలకు సహాయ పడాలని ఆకాంక్షిస్తూ.. మంచి మనసుతో ఆశీర్వదిస్తున్నారు.



## వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



**నర్సాపూర్ డిసెంబర్, 26(ప్రజాక్షేత్రం):**

అనంతా రెడ్డి గార్డెన్ మాదారంలో ఈసు గారి అంజయ్య & కమలమ్మ గారి కుమారుడు ఈసు గారి అరుణ్ కుమార్ & వైష్ణవి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ మండల నాయకులు నవీన్ గుప్తా మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఆవుల రాజిరెడ్డి



**నర్సాపూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

నర్సాపూర్ పట్టణంలోని ఆవుల రాజిరెడ్డి క్యాంపు కార్యాలయంలో కౌడిపల్లి మండల కేంద్రానికి చెందిన లక్ష్మీనారాయణ గౌడ్ కి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 60 వేల రూపాయల చెక్కును అందజేసి నర్సాపూర్ పట్టణంలోని శ్రీ గురు రాఘవేంద్ర ఫుడ్ కోర్టు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

## భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చండూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) 100వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా మరియు పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సిపిఐ చండూరు మండల సమితి ఆధ్వర్యంలో శత వార్షికోత్సవాల వేడుకలు ఎన్నో ఒడిదుడుకులు ఎత్తుపల్లాలు ఎన్నో నిర్బంధాలు అలసివేతలు తట్టుకొని కేంద్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యాన్ని గుర్తు చేస్తూ కార్మికుల పక్షాన కర్షకుల పక్షాన ఉంటూ పెత్తందారి వ్యవస్థకు భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాటం చేస్తూ రైతు సంఘాలు కూలి సంఘాలు పెట్టి రైతులకు కూలీలకు వెన్నుదన్నుగా నిలుస్తూ నేడు 100 వసంతాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ.

## నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్టీసీ బస్సు ప్రారంభం



**చండూర్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

చండూరు మండలం గుండ్రపల్లి గ్రామం మీదుగా ఆర్ టి సి బస్సును నూతనంగా ఏర్పాటు చేశారు. గురువారం గుండ్రపల్లి గ్రామంలో బస్సుకు పూజా కార్యక్రమం నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. దేవర కొండ డిపో నుండి గుండ్రపల్లి గ్రామం మీదుగా చండూరు, మునుగోడు నుంచి నల్లగొండకు వెళుతుందని తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ... మా గ్రామం నుంచి చాలా రోజుల తర్వాత బస్సు రావడం ఆనందంగా ఉం దని ప్రజలు, నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. బస్సు సౌకర్యం కల్పించి నందుకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భూతరాజు ఆంజనేయులు, తీగల సుభాష్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా వైస్ చైర్మన్ కురుపాటి గణేష్, కాసాల పాండురంగా రెడ్డి, భుతరాజు యాదయ్య, కురుపాటి శ్రీను, ఎలువర్తి శీను, కట్కూరి రంగారెడ్డి, వందనపు నరేందర్, తిరుమణిశ్రీనివాస్, తీగల చంద్రశేఖర్ ఎలవర్తి సైదులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులతో వేధింపులు

### : బిఆర్ఎస్ నేత శ్రీనివాస్

**శంకర్ పల్లి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**



హామీల అమలు కోసం ప్రశ్నిస్తున్నందునే అరెస్టులు చేస్తున్నారని, అక్రమ కేసులు పెట్టి వేధించాలని చూస్తున్నారని శంకర్‌పల్లి మండల బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రంగయ్య గారి శ్రీనివాస్ ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మాట్లాడుతూ ఎర్రోళ్ల శ్రీనివాస్ ను బలవంతంగా అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. అడిగితే అరెస్టులు.. ప్రశ్నిస్తే కేసులు.. నిలదీస్తే బెదిరింపులు.. ఇది ఇందిరమ్మరాజ్యమా? పోలీస్ రాజ్యమా? అంటూ శ్రీనివాస్ ఫైర్ అయ్యారు. కుటుంబసభ్యులకు సమాచారం ఇవ్వకుండా, ఎలాంటి నోటీసు లేకుండా అరెస్ట్ చేయడం పూర్తిగా అప్రజాస్వామికమన్నారు. అక్రమ అరెస్టుకు భయపడేవారు ఎవరూ లేరని హెచ్చరించారు.

## మళ్లీ పడగ విప్పుతున్న ఫ్లోరైడ్ భూతం



**మర్రిగూడెం డిసెంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

నల్గొండ జిల్లాలో భూగర్భ జలాల్లో ఫ్లోరైడ్ పెరుగుతుండడం కలకలం రేపుతోంది. తాజాగా మర్రిగూడ మండలంలో నిర్వహిస్తున్న సర్వేలో ఫ్లోరోసిస్ లక్షణాలు బయటపడ్డాయి. ఈ మండలంలో 20 గ్రామపంచాయతీలో 39,700 మందిపై సర్వే నిర్వహిస్తున్నారు. బుధవారం వరకు 880 కుటుంబాలు 4 వేలకు పైగా ప్రజలపై ఈ ఫ్లోరోసిస్ సర్వేను వైద్య సిబ్బంది పూర్తి చేశారు. శివన్నగూడ, బట్లపల్లి గ్రామాల్లో అధికంగా ఫ్లోరైడ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు.

## నూతన వధూవరులకు "పుస్తే - మెట్టెలు" అందజేసిన బీజేపీ నాయకులు...



**నర్సాపూర్ డిసెంబర్, 26(ప్రజాక్షేత్రం):**

శివ్వంపేట మండలంలోని నవాబ్ పేట గ్రామానికి చెందిన పబ్బా భాగ్యలక్ష్మి – జగదీశ్వర్ గుప్త గార్ల కుమారుడు భారతీయ జనతాపార్టీ నవాబ్ పేట గ్రామ అధ్యక్షులు "పబ్బా ఓంకార్ గుప్త – కల్పన" గార్ల వివాహానికి భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు " రామిరెడ్డి గారి రఘువీరారెడ్డి" శివ్వంపేట మండల బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల, భారతీయ జనతాపార్టీ శివ్వంపేట మండల మాజీ అధ్యక్షులు నల్ల రవి గౌడ్ చేతుల మీదుగా నూతన వధూవరులకు "పుస్తే – మెట్టలను" అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శంకర్, రోహిత్, వర్షిత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## డివైన్ అండ్ లవ్‌లతో నిర్మించిన కర్ణ పిశాచి సినిమాను ఆదరించండి!..నిర్మాత భరత్ కుమార్




**విశాఖపట్నం, డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

డివైన్ అండ్ లవ్ సందేశాలతో తాము ఎస్బికె డ్రీమ్ ఫిల్మ్స్ బ్యానర్ పై నిర్మించి, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఈ నెల 27వ తేదీన విడుదల చేస్తున్న కర్ణ పిశాచి సినిమాను ప్రేక్షకులు అదరించాలని డైరెక్టర్ విజయ్ మల్లాది కోరారు. ఈసినిమా ప్రమోషన్ కోసం పెదవాల్తేరు రామలక్ష్మణ అపార్ట్మెంట్ వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పరిసరాల్లోని ప్రకృతి అందాల్లోనే పూర్తిగా నిర్మించామని, నటీ నటులు నటనలో తమ ప్రతిభను బాగా చూపారన్నారు. దేవతలను నియమ నిష్ఠలతో ఆరాధించిన వారికి అంతా మేలు జరుగు తుందని, అలా కాకుండా నియమ నిష్టలు పాటించని వారికి దేవతలు సహకరించరనే ఇతి వృత్తంతో ఈ సినిమా నిర్మించా మన్నారు. ఈ సినిమాను భరత్ కుమార్ సిగి రెడ్డి నిర్మించగా, హీరోగా భరత్, హీరోయిన్ గా ప్రణవి, రమ్య నటించారన్నారు. ఈ సినిమాకి తరుణ్ రాణా ప్రతాప్ మ్యూజిక్ డైరెక్టర్ గా పనిచేసా రన్నారు. ప్రతి నాయకుడుగా నిఖిల్, ఎడిటర్ గా పి.కె.నగేష్, భాను ప్రకాష్ తదితరులు నటించారన్నారు.

## రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వంగవీటి విగ్రహావిష్కరణ

**విశాఖపట్నం, డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

స్వర్గీయ వంగవీటి మోహన్రంగా 36వ వర్ధంతి సందర్భంగా రాధా రంగ రాయల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 44వ వార్డులో ఉన్న అక్కయ్యపాలెం పార్కులో వంగవీటి మోహన రంగా విగ్రహావిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉత్తర నియోజకవర్గం బిజెపి పార్టీ సభ్యులు శ్యామల దీపక్ , సునీల్ టిడిపి సభ్య లు మౌర్య సింహ విచ్చేసి విగ్రహావిష్కరణ చేశారు వంగవీటి మోహన్ రంగ విగ్రహం విశాఖపట్నంలో మొట్ట మొదటిసారిగా పెట్టడం చాలా ఆనందకరంగా ఉందని ఈ విగ్ర ప్రతిష్టకు అహర్నిశలు కృషిచేసిన రాధా రంగ రాయల్ అసోసియేషన్ అధ్యక్షులు గాదే బాలాజీ కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని రంగ ఒక కులానికో ఒక వర్గానికి చెందిన వ్యక్తి కాదని పేద బలహీన బడుగు వర్గాలకు సంబంధించిన వ్యక్తి అని ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న పేద ప్రజలకు ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని వంగవీటి ఆంధ్ర రాష్ట్ర పేద ప్రజలు గుండెల్లో ఉండే వ్యక్తిని కొనియాడారు ఈ సందర్భంగా కార్యక్రమంలో గాదె బాలాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత రంగా గారి విగ్రహావిష్కరణ కార్యక్రమం విశాఖలో చేయగలిగామని అలాగే రాష్ట్రంలో విజయవాడకు రంగా గారి పేరు పెట్టాలని ముఖ్యమంత్రి



చంద్రబాబు గారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరమని ఈ విషయమై వారు కూడా సానుకూలంగా స్పందించారు అని అంతేకాకుండా రంగా గారి కోసం ఏ కార్యక్రమం చేపట్టానికైనా మా ఈ రాధా రంగా రాయల్ అసోసియేషన్ ముందుంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో మెగా రక్తదాన శిబిరం ఉచిత కంటి వైద్య మరియు సుమారు 500 మందికి అన్న వితరణ కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బాణాల శ్రీనివాస్, ఉషశ్రీ , శ్రీవాణి, బిశెట్టి వరలక్ష్మి, గాదే బాలాజీ, టి శ్రీనివాసరావు, గోవింద్, శివ గుడివాడ ప్రభాకర్, దినకర్ తదితరు పాల్గొన్నారు.

## ఆరెకంటి వారి నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న నల్లగొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి

**చింతపల్లి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**



చింతపల్లి మండల కేంద్రము లోని జి.పి రెడ్డి పంక్షన్ హాల్ లో జరిగిన వింజ మూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు ఆరెకంటి పద్మ – జంగయ్య గార్ల కుమార్తె సౌజన్య రవి కుమార్ గార్ల నిశ్చితార్థ వేడుక లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయ కులు కంకణాల వెంకట్ రెడ్డి లు హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వ దించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు దండేటికార్ ప్రసాద్, రమావత్ బిచ్య నాయక్, సిమర్ల శ్రీను కృష్ణ యాదవ్, నల్ల శంకర్, నాగిళ్ల బాల య్య, మిడిదొడ్డి లక్ష్మయ్య, మిడిదొడ్డి యాదయ్య, నిమ్మ శంకరయ్య, ఆరెకంటి మురళి, ఆరెకంటి కుమార్,ఆరెకంటి భార్గవ్, ఆరెకంటి యాదయ్య,ఆరెకంటి కోటేష్, రవి, కర్నాటి లక్ష్మయ్య, కంబాల పల్లి రామకృష్ణ, పొలె చిన్నా, ఆరెకంటి పృథ్వీ రాజ్,తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం రూ.26.13 కోట్లు విడుదల

- మైనార్టీలను దగా చేసిన గత ప్రభుత్వం
- మైనార్టీల సంక్షేమానికి బృహత్తర ప్రణాళిక అమలు
- రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వ ప్రధానమంత్రి జన వికాస్ పథకం(పీఎంజేవీకే) నిధులను సద్వినియోగం పరుచుకుని మైనారిటీ సంస్థల నిర్మాణాల కోసం తొలివిడతగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.26.13 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయడం జరిగిందని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈ మేరకు గురువారం అమరావతిలో నిధుల మంజూరు విషయంపై ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పీఎంజెవీకే పథకాన్ని కేంద్రం అమలు చేస్తున్నదని పేర్కొన్నారు. ప్రధానమంత్రి జన వికాస్ పథకం కింద రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం కోసం వివిధ నిర్మాణాలకు రూపకల్పన చేయడం జరిగిందని తెలిపారు.మైనారిటీల విద్యాభివృద్ధి కోసం బాల బాలికలకు జూనియర్ కళాశాలల ఏర్పాటు, సంక్షేమ హాస్టళ్లు, కమ్యూనిటీ హాల్స్, తదితర నిర్మాణాలను చేపట్టడం జరుగుతుందని వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో మైనార్టీలు దగాకు గురయ్యారని, ఏ ఒక్క సంక్షేమ పథకానికి కూడా మైనార్టీలు నోచుకోలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమలు చేసిన పీఎంజీవీకే పథకానికి కూడా రాష్ట్ర వాటా కింద గత ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. పైగా కేంద్రం నిధులు కూడా దారి మళ్లించడంతో మైనార్టీలకు చెందిన సంస్థల నిర్మాణాలు త్రిశంకు స్వర్గంలో నిలిచాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం విప్లవాత్మకమైన రీతిలో వివిధ సంక్షేమ పథకాలను చేపట్టడం జరిగిందని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. పీఎంజెవీకే నిధులతో చేపట్టే నిర్మాణాలతో మైనార్టీల కోసం ప్రత్యేకంగా విద్యాసంస్థలు నెలకొల్పితే వేలాది మంది మైనార్టీ విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని



అన్నారు. కేంద్ర నిధులను పూర్తిగా సద్వినియోగం చేసుకునేందుకు అందుకు తగ్గట్లుగా సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధమైన చర్యలను తీసుకుంటున్నదని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే పీఎంజెవీకే పథకానికి తొలి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ. 26.13 కోట్లను విడుదల చేస్తూ ఈనెల 24వ తేదీన అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వివరించారు.

# పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**ములకాలపల్లి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

మండల కేంద్రం సీతాయిగూడెం( కొమ్ముగూడెం)లోని గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈరోజు జేఏసీ ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క గారికి మరియు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గారికి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు చిక్కుల శ్రీనివాసరావు, గంట శ్రీనివాస్ రావు, జేఏసీ నాయకులుగద్దల మహేష్, చిటికె రామకృష్ణ, వర్క రుక్మధరావు, ఒగ్గేల దారయ్య,వెలకం రాఘవులు, వర్షా పొట్టి, కుంజ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# పొగమంచు ప్రమాదాల పట్ల అప్రమత్తత వహించండి

## - జిల్లా రవాణాదికారి లీలా ప్రసాద్



**పాడేరు, డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

ప్రస్తుత శీతాకాలంలో చలితోపాటు విపరీతమైన పొగమంచు వలన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, పొగమంచు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా రవాణా శాఖాధికారి లీలా ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వీటిని నివారించడానికి పొగమంచులో ప్రయణాన్ని వాయిద వేసుకోవాలని సూచించారు. ఒకవేళ తప్పనిసరిగ ప్రయనించ వలసి వస్తే తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయానికులను విజ్ఞప్తి చేసారు. ముఖ్య0గా మార్గంలో ఎడమవైపు మాత్రమే ప్రయాణిచలని, మంచువలన మార్గం కనిపించకపోతే, మార్గం కనిపించేవరకు వేచి వుండాలని సూచించారు. వాహన వేగాన్ని తగ్గించి నడపాలని, హజార్డౌస్ లైట్స్ ఆన్ చేసి ఉంచాలని, హెడ్ లైట్స్ లో (తక్కువ) బీం లోనే వెలిగించాలని, మలుపు తిరగడానికి 10 సెకండ్ల ముందే ఇండికేటర్ వేయాలిని, విండ్షీల్డ్, రియర్ మిర్రర్ ను క్లీన్ గా ఉంచాలని, ప్రయాణానికి సరిపడు సమయాన్ని కేటాయించుకోవాలని సూచించారు. అదేవిధంగా సడన్ బ్రేక్ వేయరాదని, రోడ్ మార్జిన్ గమనిస్తూ వాహనము నడుపాలని, ఘాట్ రోడ్ లొ 40%ఖవీూ౨% మించి వాహనము నడుపరాదనీ, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ తప్పనిసరిగ ధరించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాంగ్ పార్కింగ్ చేయరాదని, తప్పనిసరి పరిస్థితిలొ ఇండికేటర్ వేసివుంచాలని, మత్తు పదార్థాలు సేవించి, సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనము నడుపరాదని కోరారు.

# పాఠకుల అభిరుచికి నిలయం హైద్రాబాద్ బుక్ ఫేయిర్



**వనపర్తి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

పుస్తక ప్రియుల అభిరుచికి నిలయం హైద్రాబాద్ బుక్ ఫెయిర్ అని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు.వనపర్తి జిల్లా సాహితీ కళా వేదిక ప్రతినిధులు గురువారం హైద్రాబాద్ లో గత రెండు వారాలుగా జరుగుతున్న 37వ బుక్ ఫెయిర్ ను సందర్శించారు. మూడు వందలకు పైగా ఉన్న బుక్ స్టాల్స్ లలో వైవిధ్యమైన కొన్ని లక్షల పుస్తకాలు ప్రదర్శనకు పెట్టడం అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఇక్కడి సందర్శకులను చూస్తుంటే పాఠకుల సంఖ్య ఏ మాత్రం తగ్గలేదని తెలుస్తుందన్నారు. ప్రతీ జిల్లాలో బుక్ ఫెయిర్స్ నిర్వహించాలని, అందుకు వనపర్తి జిల్లాలో కూడా నిర్వహించడానికి తాము కొన్ని ప్రచురణ సంస్థలను కోరామని శంకర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళా వేదిక ప్రతినిధులు సూర చంద్ర శేఖర్, శ్రీనివాస్, బైరోజు చంద్ర శేఖర్, ప్రవీణ్, డా.శ్యాం సుందర్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన జ్యోతి భీమ్ భరత్

**శంకర్ పల్లి డిసెంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రిలో కన్నుమూశారు. రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు శ్రీజ్యోతి భీమ్ భరత్ మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీజ్యోతి భీమ్ భరత్ మాట్లాడుతూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆర్థిక మంత్రిగా ప్రధానిగా, పదవులకే వన్నెతెచ్చిన గొప్ప రాజకీయ నేత మన్మోహన్ సింగ్ అని కొనియాడారు.



# మహిళల రక్షణ కోసం చట్టాల్లో మంచి మార్పులు వచ్చాయి : సీఐ శ్రీనివాస్ గౌడ్

**శంకర్ పల్లి డిసెంబర్ 26 (ప్రజాక్షేత్రం):**

ఆడపిల్లలపై చిన్నారులపై గౌరవం చూపుకున్న పరవాలేదు కానీ అగౌరవపరిచి హింసను కలిగిస్తే చట్ట ప్రకారం జైలుకెళ్లడం ఖాయమని శంకర్ పల్లి సీఐ శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. గురువారం నాడు స్థానిక మోహన్ ఫంక్షన్ హాల్లో ఎంవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల మానసిక హింస అంశాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తసంబంధికులని మన ఇంటి వారే అని ఆడపిల్లలను పట్టుకొని తిట్టి కొడితే బాధితులు స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే పోక్సో చట్టం కింద జైలుకు వెళ్లే చట్టాలు కొత్తగా వచ్చాయన్నారు. కాబట్టి ఆడపిల్లల జోలికి వెళ్ళొద్దని కూడా వారికి సహాయం చేసే విధంగా సహాయం చేసే విధంగా ధైర్యం ఇచ్చే విధంగా చూపాలని ఆయన పిలుపునిచ్చారు. ఆడపిల్లలు నేటి సమాజంలో ధైర్యంగా ఉండాలంటే చదువుకోవాలని తద్వారా చట్టాల గురించి తెలుస్తాయన్నారు. ఎంవి ఫౌండేషన్ కో ఆర్డినేటర్



భాస్కర్ మాట్లాడుతూ బాలికల సంఘాల ఏర్పాటు అదేవిధంగా మండల జిల్లా స్థాయి ఆడపిల్లల సమానత్వ కమిటీ టి ఎ స్ స్ ఏర్పడి చాలా సమస్యలు పరిష్కరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఐసిడిఎస్ సుప్రవేజర్ రేవతి , చేవెళ్ల టీం ప్రతినిధి, ప్రమీల, మదర్స్ కమిటీ అధ్యక్షులు జిల్లా కమిటీ, సభ్యులు, మానస, భవ్య, పద్మ, మరియు ఏం వి ఫౌండేషన్ ప్రతినిధులు, నాగమణి, మంగమ్మ ఆశీర్వాదములు పాల్గొన్నారు.

# చలికాలంలో చిరుజల్లులు

## - ఆగం ఆగం అవుతున్న రైతన్నలు

**పెద్దేముల్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

శీతాకాలంలో చిరుజల్లులతో పెద్దేముల్ మండల వ్యాప్తంగా బుధవారం మధ్యాహ్నం నుండి చిరుజల్లులతో ముసురు వర్షం కురిసింది. కురిసిన వర్షంతో పనులకు ఆటంకం కలిగించిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చలితో కూడిన చిరుజల్లులు కురవడంతో, జనాలు బయటకు రాకుండా ఇంట్లోనే ఉండిపోయారు.

**అకాల వర్షం రైతన్న ఆగం.**

అకాల వర్షంతో రైతన్నలు ఆగం ఆగం అవుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు వర్షం ఆటంకం కలిగించింది అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సరిగ్గా కంది, పత్తి, వరి తదితర పంటలు



చేతికొచ్చిన సందర్భంలోనే ఇలా చిరుజల్లులు కురవడంతో పంట నాశనం అవుతుందేమోనని బిక్కు బిక్కుమంటున్నారు.

# బలిజపల్లి గ్రామపంచాయతీగానే ఉంటది

- గ్రామస్తుల అభీష్టమే నిర్ణయం
- బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా మార్చేందుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే
- మండల కేంద్రం ఏర్పాటుకు నివేదికలు పంపిన ఎమ్మెల్యే మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు
- మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్

**వనపర్తి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

బలిజపల్లి గ్రామస్తుల అభీష్టం మేరకు ఆ గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూనే బలిజపల్లి, జంగమయ్యపల్లి జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు ఎమ్మెల్యే మేఘారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు పంపారని మాజీ జెడ్పిటిసి రమేష్ గౌడ్ తెలిపారు. బలిజపల్లి, జంగమయ్య పల్లి జంట గ్రామాలను ఒకటి చేస్తూ మేజర్ గ్రామపంచాయతీని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న ప్రపోజల్స్ కు బలిజపల్లి




గ్రామస్తులు గత రెండు మూడు రోజులుగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తూ ఆందోళన చేయడంతో బలిజపల్లి గ్రామాన్ని వారి అభీష్టం మేరకే ప్రత్యేక గ్రామపంచాయతీగా ఉంచుతూ జంట గ్రామాలను మండలం చేసేందుకు నిర్ణయం జరిగినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా అభిప్రాయాలను గౌరవిస్తుందని అందులో భాగంగానే బలిజపల్లి గ్రామస్తుల అభిప్రాయాలను దృష్టిలో ఉంచుకొని నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. జంట గ్రామాలను మండల కేంద్రంగా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని మచ్చగిరిగుట్ట నివాసం ఉంటున్న ఎండి రషీద్ తండ్రి జాన్మీయ గుండెపోటుతో మరణించినందున వారి కుటుంబానికి తుమ్మల నరసయ్య 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ నాయకులు బండారు నరసింహారెడ్డి మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య మచ్చ గిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మాజీ ఎంపీటీసీ పోలేపాక చంద్రయ్య, సేవా సమితి కార్యదర్శి పిట్టల సుధాకర్, సుంకి ఆనంద్, మీసాల మచ్చ గిరి పిట్టల శివ, రవ్వ నవీన్, యూత్ కాంగ్రెస్ నాయకులు సంతోష్ కుమార్ తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది..

# ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు చేయడం కక్ష పూరిత రాజకీయమే..

## - బెల్లంపల్లి మాజీ శాసనసభ్యులు దుర్గం చిన్నయ్య



**బెల్లంపల్లి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే తీవ్రంగా ఖండిస్తూ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వంకు వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు అన్యాయంగా, అక్రమంగా అరెస్టు చేశారని తెలుపుతూ, తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ కూడా ఈ విధంగా కేసులు పెట్టలేదని గుర్తు చేశారు. కాబట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం.. వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలనీ ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని తెలిపారు .

## బిసి పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షునిగా తిరుపతయ్య యాదవ్



**వనపర్తి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

బిసి పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా అధ్యక్షునిగా పెబ్బేరు మండలం బునాదిపురం గ్రామానికి చెందిన వనం తిరుపతయ్య యాదవ్ ను నియమిస్తూ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు వనపర్తి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో రాచాల చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా తిరుపతయ్య యాదవ్ మాట్లాడుతూ బీసీలను చైతన్యం చేసి బీసీల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, బీసీల రాజ్యాధికారం కోసం పాటు పడతానన్నారు. త్వరలో అన్ని గ్రామ, మండల కమిటీలు వేసి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థులను సిద్ధం చేస్తామని తెలిపారు. నాపై నమ్మకముంచి జిల్లా బాధ్యత అప్పజెప్పిన స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వెంకటన్న గౌడ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, దేవర శివ, గౌతమ్ శంకర్, మల్లేష్ యాదవ్, వసంత చారి, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## విషమంగా మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి

**హైదరాబాద్, ప్రజాభూమి**

నాగర్‌కర్నూల్ మాజీ ఎంపీ మంద జగన్నాథం ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నది. రెండు రోజుల క్రితం గుండెపోటు రావడంతో ఆయన కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆయన పరిస్థితి విషమంగా ఉందని డాక్టర్లు వెల్లడించారు. దీంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తోపాటు పలువురు రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. 1996లో ఆయన తొలిసారిగా టీడీపీ తరఫున నాగర్‌కర్నూల్ ఎంపీగా విజయం సాధించారు. 1999, 2004లో జరిగిన ఎన్నికల్లో తెలుగు దేశం టికెట్‌పై విజయం సాధించారు. ఆతర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 2009 ఎన్నికల్లో అదే నియోజకవర్గం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2014లో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల్లో ఆయనకు టికెట్ దక్కలేదు. ఈ నేపథ్యంలో 2022, జూలై 1న ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా అప్పటి సీఎం కేసీఆర్ ఆయనను నియమించారు. 2023 నవంబర్ 17న బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే నాగర్‌కర్నూల్ టికెట్ దక్కకపోవడంతో బీఎస్పీ తీర్థం పుచ్చుకున్నారు.

## చలితో ఉత్తరాది గజగజ

- దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- రోడ్లపై మంచు దుప్పటి.. రాకపోకలకు తీవ్ర అంతరాయం



**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం**

జమ్ము కశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ , ఉత్తరాఖండ్ సహా ఉత్తరాది రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. ముఖ్యంగా హిమాచల్ ప్రదేశ్‌ను మంచు దుప్పటి కప్పేసింది. ఎడతెరిపి లేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్లపై అడుగుల మేర మంచు పేరుకుపోయింది. అప్రమత్తమైన అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా రహదారులను తాత్కాలికంగా మూసివేశారు. హిమాచల్ ప్రదేశ్‌లో మూడు జాతీయ రహదారులు సహా మొత్తం 226 రోడ్లను మూసివేశారు. ఇందులో సిమ్లాలో 123 రోడ్లు, లాహౌల్, స్పితిలో 36, కులులో 25 రోడ్లు ఉన్నాయి. 173 ట్రాన్స్‌ఫార్మర్‌లకు అంతరాయం ఏర్పడింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ సరఫరాపై తీవ్ర ప్రభావం పడినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన చలి పరిస్థితుల కారణంగా భారత వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా దట్టమైన పొగమంచు కొనసాగే అవకాశం ఉందని తెలిపింది. ఇక ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో మంచు దట్టంగా కురుస్తోంది. దీంతో త్యుని-చక్రతా-ముస్సోరీ జాతీయ రహదారి, ధరణాధర్-కోటి కనసర్ రహదారి పూర్తిగా మంచుతో కప్పుకుపోయింది. జమ్ము కశ్మీర్‌లోని పలు ప్రదేశాలు చలికి అల్లాడిపోతున్నాయి. శ్రీనగర్‌లో మైనస్ 7 డిగ్రీల సెల్సియస్‌గా ఉష్ణోగ్రతలు నమోదైనట్లు భారత వాతావరణ విభాగం తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఇది మరో 2 నుంచి 3 డిగ్రీల వరకూ తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.

# స్నేహ చికెన్ పరిశ్రమ దుర్మార్గాలపై విచారణ జరపాలి

- అధికారుల అండదండలు॰% ప్రజా ప్రతినిధుల అభయహస్తం
- అండగా చూసుకుని రెచ్చిపోతున్న స్నేహా కంపెనీ యాజమాన్యం
- పర్యావరణ కాలుష్యంతో పంటలు నాశనం
- భూముల కబ్జాలు.. డెడ్ స్టోరేజీలో జల దోపిడీ
- స్థానికులకు ఉపాధి కరువు.. ఒకే కులం వారికి చేయూత
- కంపెనీ నుంచి వస్తున్న కంపుతో ఊపిరి తీసుకోలేక శ్వాసకోశ సమస్యలు
- నిబంధనలకు తూట్లు పొడుస్తూ...ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న కంపెనీపై చర్యలు తీసుకోవాలి
- బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్



**వనపర్తి డిసెంబర్ 27(ప్రజాక్షేత్రం):**

ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ భూ కబ్జాలు, జల దోపిడీతో దౌర్జన్యం చేస్తూ... వాయు కాలుష్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్నేహ చికెన్ కంపెనీపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ డిమాండ్ చేశారు.గురువారం పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో స్థానిక రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ మహబూబ్ నగర్, వనపర్తి జిల్లాల సరిహద్దు ప్రాంతంలో కొన్నేళ్ల క్రితమే స్నేహా చికెన్ ఫౌల్ట్రీ పరిశ్రమను స్థాపించారని,చిన్నగా ప్రారంభమైన ఈ కంపెనీ ఇప్పుడు తన పరిధిని విస్తృతం చేసుకున్నదన్నారు.పెద్దమందడి మండలం వెల్టూరు శివారులోని 22/1 లో ప్రభుత్వ భూమిని స్నేహ చికెన్ పరిశ్రమ ఆక్రమించి, అక్కడ కొన్ని నిర్మాణాలు కూడా చేపట్టిందని ఫిర్యాదు చేస్తే అధికారులు సర్వే నిర్వహించి.. రికార్డులు పరిశీలించిన తర్వాత వెల్టూరు శివారులోని సర్వే నెంబర్ 22/1లో 1.25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారని నిర్ధారించి, ప్రభుత్వ భూమిని ఆక్రమించి చేపట్టిన నిర్మాణాలను ఎందుకు తొలగించకూడదో.. వివరణ ఇవ్వాలని స్నేహా చికెన్ కంపెనీ ఎండీ రాంరెడ్డికి ఫిబ్రవరి 28, 2024 న నోటీసులు జారీ చేశారన్నారు.నోటీసులు జారీ చేసి 10 నెలలు గడుస్తున్నా వారిపై ఎందుకు చర్యలు తీసుకోలేదో చెప్పాలన్నారు. స్నేహా చికెన్ కంపెనీ భీమా రెండో దశలో అంతర్భాగంగా నిర్మించిన శంకర్ సముద్రం రిజర్వాయర్ నుంచి రోజుకు 10 లక్షల లీటర్ల చొప్పున కంపెనీ, అలాగే అందులో ఉండే క్వార్టర్స్ గృహ అవసరాలకు తరలించుకునేందుకు అనుమతి తీసుకున్నదని, ఈ నీటి తరలింపు సంవత్సరంలో 0.01289 టీఎంసీలను మించకూడదనే నిబంధన ఉన్నప్పటికి స్నేహా కంపెనీ దౌర్జన్యంగా అధికంగా నీటిని తరలిస్తోందని ఆరోపించారు.తాగునీటికి నీరు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకోకుండా ప్రభుత్వ నిభందనలు తుంగలో తొక్కి డెడ్ స్టోరేజీలో కూడా దౌర్జన్యంగా పరిశ్రమకు తీసుకెళ్లారని మండిపడ్డారు.

**పర్యావణానికి తూట్లు...**

అధికారుల అండదండలు...ప్రజాప్రతినిధుల అభయ హస్తంతో స్నేహ ఫార్మ్స్ యాజమాన్యం రెచ్చిపోతుందని, పర్యావరణ నిబంధనలకు తూట్లు పొడుస్తూ...స్నేహ ఫార్మ్స్ నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలు పొలాలలో వదలడంతో అవి పెద్దమునగల్ చేడు వాగులో కలిసి కలుషితమై సరళసాగర్ మీదుగా రామన్‌పాడు డ్యామ్‌లోకి వెళ్తున్నాయన్నారు.రామన్‌పాడు డ్యామ్ నుంచి సరఫరా అయ్యే కలుషితమైన నీరు తాగి పలువురు క్యాన్సర్, ఇతర రోగాల బారిన పడుతున్నారన్నారు.పెద్దమునగల్ చేడ్, బలీదుపల్లి శివారు మధ్యలో జహంగీర్ పీర్ దర్గా దగ్గర జాతీయ పక్షి నెమలులు, రాష్ట్ర జంతువైన జింకలు ఎక్కువగా ఉంటాయని,ఈ కలుషిత నీరు త్రాగి వీటితో పాటు పశువులు, గొర్రెలు కూడా చనిపోతున్నాయన్నారు. ప్రభుత్వ నిభందనలకు తూట్లు పొడుస్తూ... ప్రజల జీవితాలలో చెలగాటమాడుతున్న స్నేహ కంపెనీని మూసివేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ స్థాపన కొసం అన్ని వర్గాల రైతులతో భూములు తీసుకొన్న యాజమాన్యం, తమ పరిశ్రమ నుంచి వచ్చే చికెన్ ను అందరికీ అమ్ముకుంటున్న యాజమాన్యం ఉపాధి అవకాశాలు కల్పించే విషయంలో మాత్రం ఒకే కులం వారికి మంచి ఉద్యోగాలు కల్పిస్తూ...పేద వర్గాలను విస్మరిస్తూ అరకొర అవకాశాలు కల్పిస్తున్నారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు రమేష్ సాగర్, చాకలి రమేష్, అంజన్న యాదవ్,మహేందర్ నాయుడు, మ్యాదరి రాజు, దేవర శివ, కుర్వ నరసింహ, శాఖ కొండన్న, గండి చంద్రయ్య, మూలమల్ల రాములు, రాజేష్, బోయ వినయ్, బోయ దాసు, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని మతాల్లో మత గ్రంధాలలో ఉన్న చెడును దగ్ధం చేస్తున్న నాయకులు

**-సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్య**

**సంగారెడ్డి డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**



సంగారెడ్డి జిల్లా ఎస్సి ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మనిటరింగ్ కమిటీ సభ్యులు కాశపాగ ఇమ్మయ్యమాట్లాడుతు చౌటకుర్ మండలంలోని గంగోజిపేట్ గ్రామం లో బాబా సాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో వివిధ మత గ్రంధాల్లో ఉన్న అన్ని మతాల్లోను మానవాళి అంతటికీ పనికి వచ్చే మంచి విషయాలు స్వీకరించే అంశాలు.. విలువలు ఉన్నాయి. అలాగే అన్ని మతగ్రంథల్లో ఉన్న కుల వివక్ష, లింగ వివక్ష, అసమనతల్ని, వివక్షలనీ బలపరిచే అంశాలు ఉన్నాయి. అవి ఏ రూపంలో ఉన్న ఏ మతంలో ఉన్న అన్ని నశించాలి. అని చెబుతూ మత గ్రంధాల్లో ని వివక్షలనీ బలపరిచే అంశాలను గ్రామంలోని యువత చే దహనం చేసే విప్లవ ఘట్టం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భారత్ నాయకులు కాశపాక శ్రావణ్ కుమార్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు నిరుడి సునీల్, కాశపాక ప్రభు, గంగాధరి లక్ష్మణ్,నిరుడి ప్రశాంత్, తలారి జయరాజ్, కాశపాగ పవన్, కాశపాగ సుధాకర్, యేసన్న, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంఘీభావం తెలిపిన మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ

**వికారాబాద్ డిసెంబర్ 26(ప్రజాక్షేత్రం):**



విద్యాశాఖ సమగ్ర శిక్షలో కాంట్రాక్టు పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కే గంగ నాయక్ ఆధ్వర్యంలో గత 21 రోజులుగా వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్డిఓ ఆఫీస్ ఎదురుగా రిలే దీక్షలు చేస్తున్న సందర్భాన్ని ఉద్దేశిస్తూ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు పి ఆనంద్ మాదిగ మద్దతు ప్రకటిస్తూ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో కెసిఆర్ మాట్లాడుతూ మనసులను కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడమేంది. విచిత్రంగా ఔట్సోర్సింగ్ ఏంది వింతగా అని కల్లిబొల్లి మాటలు చెప్పి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాక కాంట్రాక్టు పద్ధతి ఔట్సోర్సింగ్ పద్ధతి ఇలాంటి ఏ శాఖలో పనిచేస్తున్నటువంటి సిబ్బందిని అందరిని కూడా రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తానని హామీ ఇచ్చిన కేసీఆర్, ఈ తెలంగాణ రాష్ట్రం అవతరించినాక ఏ ఒక్క శాఖకు సంబంధించిన సమస్యను తీర్చకుండా ఆయన పాలను నియంతృత్వ పాలనతో, ఒక రాజు లాగా తెలంగాణ రాష్ట్రాన్ని పాలించి అత్యంత దయనీయ పరిస్థితిలో తెలంగాణ రాష్ట్ర ప్రజలను వెనుకకు నెట్టి వేయడం జరిగింది. అందుకు ఫలితంగా తెలంగాణ రాష్ట్ర సమితి అనే పార్టీని అధికారంలోకి రాకుండా యావత్ తెలంగాణ ప్రజలు ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి వచ్చే విధంగా ఓట్లు వేసి గెలిపిస్తే అప్పుడు కెసిఆర్ అధికారంలోకి రాకంటే ముందు ఏ విధంగా అయితే హామీలు ఇవ్వడం జరిగిందో ఇప్పుడు ఉన్నటువంటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా ఈ సమగ్రస్ శిక్ష ఉద్యోగులకు హామీ ఇచ్చి మరి అధికారంలోకి వచ్చాక ఒక సంవత్సర కాలం గడిచినను వల్ల సమస్యలపై కనీసం అక్కడ వాళ్ళ సిబ్బందిని కూడా పంపించకుండా పట్టించుకోకుండా చూస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి డిమాండ్ చేస్తున్నాం హెచ్చరిస్తున్నాం. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కోపం వస్తే ఏ విధంగా అయితే టిఆర్ఎస్ పార్టీని తెలంగాణ రాష్ట్రంలో దాదాపుగా బొంద పెట్టే అవకాశం వచ్చిందో అదే విధంగా రేవంత్ రెడ్డి కూడా అదే గతి పట్టే సమయం పెద్ద దూరం లేదని ఇకనైనా సమగ్ర శిక్ష ఉద్యోగులకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించి వారికి న్యాయం చేసే విధంగా నిర్ణయం తీసుకోవాలని చెప్పేసి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం లేనిపక్షంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ కి ఈ సమస్యను వివరించి ఉద్యమానికి మద్దతిచ్చి ఉదృతం చేస్తామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి సుభాష్ మాదిగ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న రెడ్డి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇండియాలో కూటమిలో భగ్గుమన్న విభేదాలు

**- ఆప్‌ను తొలగించేందుకు ప్రయత్నాలు..?**



**న్యూఢిల్లీ, ప్రజాక్షేత్రం**

ప్రతిపక్ష ఇండియా కూటమిలో విభేదాలు మరోసారి భగ్గుమన్నాయి. ముఖ్యంగా కూటమి భాగస్వామ్య పక్షాలైన కాంగ్రెస్, ఆప్ మధ్య వైరం రోజురోజుకూ పెరిగిపోతోంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ ఆమ్ ఆద్మీ పార్టీపై కాంగ్రెస్ ఆరోపణలతో ఈ వైరం మరింత ముదురుతోంది. తాజాగా ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు తెలిసింది. అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆమ్ ఆద్మీ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామీలపై కాంగ్రెస్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఎన్నికల సందర్భంగా ఆచరణ సాధ్యం కాని హామీలు అమలు చేస్తామని కేజ్రీవాల్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ హస్తం పార్టీ ఆరోపించింది. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి నుంచి కాంగ్రెస్ పార్టీని బయటకు పంపించేందుకు ఆప్ ప్రయత్నిస్తు న్నట్లు తెలిసింది.

ఈ మేరకు కూటమి నుంచి కాంగ్రెస్‌ను బయటకు పంపించేలా ఇతర పార్టీలను ఒప్పించేందుకు ఆప్ ప్రయత్నాలు మొదలు పెట్టినట్లు సమాచారం. కేంద్రంలో బీజేపీని అధికారం నుంచి దించేయాలన్న ప్రధాన లక్ష్యంతో సుమారు 24 విపక్ష పార్టీలతో ఏర్పడిన ఇండియా కూటమి బీటలు వారుతున్నది. ఇప్పటికే కూటమిలో ఉన్న విభేదాలు లోక్‌సభ ఎన్నికల్లో ప్రస్ఫుటం కాగా, ఇటీవల జరిగిన పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత కూటమికి నేతృత్వం వహిస్తున్న రాహుల్ గాంధీ పట్ల అందులోని పార్టీలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. 'ఎన్నికల్లో విజయం సాధించి పెట్టలేని నాయకుడిని మనం ఇంకా ఎంతకాలం భరించాలి' అన్న ధోరణి ఆ పార్టీల్లో ఇటీవల అధికమైంది.

రాహుల్ నాయకత్వంలో బీజేపీని ఎదుర్కోవడం కష్టమేనని, కాంగ్రెస్‌ను నమ్ముకుంటే తామూ మునగడం ఖాయమని ఆయా పార్టీల నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ప్రత్యామ్నాయంగా బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నాయకత్వానికి జై కొడుతున్నారు. ఇప్పటికే సమాజ్‌వాదీ, ఎన్సీపీ (శరద్‌చంద్ర పవార్), శివసేన (యూబీటీ) సహా పలు మిత్రపక్ష పార్టీలు దీదీకి మద్దతు తెలిపిన విషయం తెలిసిందే.